# పురాతన ఆలయాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

## సాంప్రదాయాలకు నిలయం దేవాలయం

## నిర్మాణంలో ఉన్న రామాలయ గుడి సందర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామ పంచాయతీలో నిర్మాణంలో ఉన్న రామాలయం గుడిని గ్రామస్తుల కోరిక మేరకు సందర్శించి జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. అనంతరం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచి సంకల్పంతో బృహత్తరమైన దైవ కార్యాన్ని చేపట్టినందుకు గ్రామస్తులందరికీ అభినందనలు తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మికతను, దైవ సంకల్పాన్ని భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక నిర్మాణాలు చరిత్రలో నిలిచివుంటాయని తెలిపారు. ఇంతటి దైవ కార్యంలో తప్పనిసరిగా నేను కూడా భాగస్వామినై నా వంతుగా సహకారమందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పిలిచిన వెంటనే కాదనకుండా వచ్చి మా గుడిని సందర్శించిన రాఘవేందర్ రెడ్డి గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గజ్జ స్వాతి సత్యం గౌడ్, ఉప సర్పంచ్ దేవరకొండ శ్రీను, సీనియర్ నాయకులు గ్యార నర్సింహ, దేవరకొండ శ్రీను, కొప్పుల దౌలయ్య, మారోజు జగన్ చారి మాజీ ఉప సర్పంచ్ కొప్పుల శేఖర్ గౌడ్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ బాధావత్ సంతోష్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ సేవల అమలు, ఆసుపత్రిలోని వసతులను స్వయంగా పరిశీలించారు. అనంతరం రోగులకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ రికార్డులు పరిశీలించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని పూర్తి స్థాయిలో ఉపయోగించాలని లేని యెడల చర్యలు తీసుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో,సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్ డీఎంహెచ్ రవికుమార్, తహాశీల్దార్ కార్తీక్ కుమార్, వైద్య సిబ్బంది లక్ష్మణ్ గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### విద్యార్థులకు టై బెల్ట్ అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో జిల్ల పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్డు సభ్యులు ప్రవీణ్ విద్యార్థులకు సమకూర్చినటువంటి టై, బెల్టుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు మీరు కూడా ప్రవీణ్ లాగా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగిన తర్వాత. ఇలాంటి సేవా కార్యక్రమాలు మీకు చేతనైనంతలో చేయాలని హితవు పలికారు. ఇలాంటి దాతల సహాయ సహకారాలతో చదువు , ఆటల పట్ల శ్రద్ధ పెట్టి మీకు ఆసక్తి ఉన్న అంశాలలో ప్రావీణ్యం సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్, యస్ఐ నాగరాజు ప్రధానోపాధ్యాయులు సుజాత గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, తిరుపతిరెడ్డి ఉపసర్పంచ్ రవీందర్ , వార్డు మెంబర్ ప్రవీణ్, ఇతర వార్డు సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలో పడమటి తండా గ్రామ పంచాయతీ కి చెందిన పట్లావత్ లింగం తండ్రి దుదియా నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా తన ట్రస్టు ద్వారా స్లాబ్ నిర్మాణం కోసం స్టీల్ సిమెంట్ ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులు రవికుమార్, లక్ష్మి రాములు, నాణ్య, లాలు, బిచ్చ నాయక్, చందు, హనుమంతు, డాక్య, శంకర్, రాజేందర్ పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత ఉద్యోగ రంగాన్ని ఎంచుకోవడం అభినందనీయం

### ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ టాస్క్ ఆధ్వర్యంలోదనిర్వహించిన శిక్షణ తరగతుల ద్వారా. ప్రముఖ యూ బి ఎస్ – కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు టాస్క్– సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హా మరియు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాల అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాస్క్ తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటుదాదాపు 200 మంది ఇ డబ్ల్యూ ఎస్ కేటగిరి విద్యార్థులకు టెక్నికల్ మరియు సాఫ్ట్ స్కిల్ విభాగాలలో శిక్షణ తరగతులు నిర్వహణ తర్వాత ప్రముఖ యూ బి ఎస్ కంపెనీ వారు నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా నైపుణ్యం కల్గిన



41 మంది విద్యార్థులు ఆరు లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగ అవకాశం200 మంది ఇ డబ్ల్యూ కేటగిరి విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రక్రియలో ఎంపికైన 41 మంది విద్యార్థులకు. టాస్క్ కార్యాలయంలో. టాస్క్ సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా మరియు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాల అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని గుడిగాని పల్లి గ్రామానికి చెందిన కావలి చంద్రమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారుడు కావలి నర్సింహా, మరియు మనుమడు మనుమరాలుతో పాటు మాజీ సర్పంచ్ రజిత కృష్ణయ్య, నాయకులు వార్డు సభ్యులు నిలమ్మ, శేఖర్. ఆంజనేయులు, పోలె శ్రీ రాములు మన్నెం, జంగయ్య, మహేందర్, బాబు, కావలి బాలస్వామి మొగులయ్య, బాల్ చంద్రి, తదితరులు ఉన్నారు

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ జనవరి:24** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 46 డివిజన్ కు సంబంధించిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శనివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం శాసనసభ సభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నాయకత్వంలో మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి అధ్యక్షుడు ఓర్సు అనిల్ డివిజన్ ఇంచార్జి మేకల పోషం, మదరావేన కిరణ్ చంద్రమౌళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీ 46 డివిజన్ ఇన్చార్జి దండు రవీందర్ కాషావేన రాజయ్య ఇంక 25 మంది బీఆర్ఎస్ నాయకులు కి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొంతల రాజేష్, సీనియర్ నాయకుడు కాల్వలింగస్వామి, మాజీ కార్పొరేటర్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## శ్రీనాథ్ అకాల మరణం బాధాకరం

### హరిలాల్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**మాడ్గుల మండలం క్యాబా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బావోజీ తండాలో సీనియర్ నాయకులు ఎస్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు హరిలాల్ నాయక్ కొడుకు శ్రీనాథ్ హఠాన్మరణం తో పార్థివదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో ఆయనతో పాటు క్యాబా తండా సర్పంచ్ అనిల్, జరుపుల తండా సర్పంచ్ లఖ్యానయక్, బాలు నాయక్ , నర్సంపల్లి మాజీ సర్పంచ్ చందు నాయక్, రాజు, జైపాల్, రవీందర్ తండావాసులు పాల్గొన్నారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామానికి చెందిన తుడుం సుల్తాన్ తండ్రి చంద్రయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి స్లాబ్ కొరకు సిమెంట్ అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా తుడుం సుల్తాన్ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ గూళ్ళ సుధాకర్, శేఖర్, యాదయ్య, పరంజ్యోతి, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక

**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ జనవరి 24** సింగరేణి జైపూర్ పవర్ ప్లాంట్ లో వీధుల నిర్వహిస్తున్న సింగరేణి అధికారులు ఉత్తమ అధికారి లు గా ఎంపిక అయ్యారు వీధుల పట్ల మంచి సేవాభావంతో విధులు నిర్వహిస్తు తోటి ఉద్యోగులతో మర్యాదగా మంచి సత్ ప్రవర్తన తో కలిగి సింగరేణి జై పూర్ పవర్ ప్లాంట్ లో వివిధ విభాగాల్లో ఉద్యోగులు ను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక అయ్యారు వీరి లో (పి సి ఎస్) డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ మదన్, మోహన్ పర్సనల్ విభాగం లో సీనియర్ అసిస్టెంట్ శేషిధర్ ,జిఎం ఆఫీస్ విభాగం లో సీనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ ,వార్డు అసిస్టెంట్ బీ తిరుపతి, ఎంపిక అయ్యారు వీరిని కొత్తగూడెం లో ప్రకాశం స్టేడియం లో జరగబోయే 77 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగులుగా సింగరేణి సి & ఎండీ చేతులమీదుగా అవార్డు ను అందుకోనున్నారు



M.MADAN MOHAN, GM (PCS, O&M) BEST OFFICER — K. SHASHIDHAR, Sr. Asst. BEST SINGARENIAN — A. SANTHOSH KUMAR Sr. Asst. BEST EMPLOYEE — B. THIRUPATHI Ward Asst. BEST EMPLOYEE

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

### బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ల గ్రామానికి చెందిన కుటుంబాలు జంగయ్య,జంగమ్మ , అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఎల్లికట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలు కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ యాకాల భీమయ్య, ఉపసర్పంచ్ బలగం కేశవులు కంఠం రవి, కృష్ణ, ఆంజనేయులు, బాలరెడ్డి,సత్యం, మల్లేష్, శాంతి రెడ్డి, చంద్రయ్య, చెన్నయ్య, లక్ష్మయ్య వెంకటయ్య రవి తిరుపతి రమేష్ శిశేంద్రి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్, కళ్యాణ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి గౌరిపల్లి గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్ కళ్యాణ్ నాయక్ ఉప సర్పంచ్ రమేష్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాభ్యాసం అనేది కేవలం విద్యా ఆరంభం కాదు, అది జీవితానికి వెలుగులు నింపే పథం. ఈ రోజు మీ చేతి వేళ్ళు పట్టిన అక్షరాలే రేపు మీ విజయ గాథ రాసే కలమవ్వాలి. మీ జీవితం ఎల్లప్పుడూ జ్ఞానంతో, ఆనందంతో, విజయాలతో నిండిపోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, మరియు ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# బతుకమ్మ టీవీ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**అగ్నిధార న్యూస్ ,( రామగుండం):** బతుకమ్మ టీవీ ఛానల్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, శనివారం సిపి ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, "ప్రజలకు వేగవంతమైన, విశ్వసనీయ వార్తలను అందించడంలో బతుకమ్మ టీవీ కీలక పాత్ర పోషిస్తోంది. సమాజానికి ఉపయోగకరమైన సమాచారాన్ని ప్రజల దాకా చేరవేయడంలో ఛానల్ ముందంజలో ఉంది," అని తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీనివాస్, ఏఆర్,ఏసీపీ ప్రతాప్, రిపోర్టర్ కంది నాగరాజు పాల్గొన్నారు. సీపీ, బతుకమ్మ టీవీ యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం, రాబోయే కాలంలో మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించడం కార్యక్రమానికి ప్రత్యేకతను చేకూర్చింది. బతుకమ్మ టీవీ, స్థానిక ప్రజలకు విశ్వసనీయ సమాచారాన్ని సమయానికి అందించే తన మిషన్‌ను మరింత బలోపేతం చేస్తూ, 2026 లో మరింత ప్రభావవంతమైన స్రవంతిగా మారేలా ముందుకు సాగుతోంది.

## పాఠశాల విద్యార్థులకు బూట్లు అందజేత



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం వెంకటాపూర్ గ్రామంలోనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూట్లు అందజేయడం జరిగింది .కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడు అయిత పాగా సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సుగుణమ్మ,ఉప సర్పంచ్ నంబు ఇస్తారీ పాల్గొని విద్యార్థులకు బూట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు ఉచితంగా బూట్లు అందజేసిన సంతోష్ కుమార్ కి పాఠశాల విద్యార్థుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి,వార్డు సభ్యులు నంబు పావని ఐలెన్,పంచాయతీ కార్యదర్శి సునంద, మహిళా సంఘం అధ్యక్షురాలు భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.ద

